News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

CK NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :290 | ఖమ్మం | శనివారం, నవంబర్ 21, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



ఉత్తమ నటుడు రణ్‌వీర్..
‘ధురంధర్’కు అవార్డుల మోత

వివరాలు 8వ పేజీలో

- దాదాసాహెబ్ ఫాల్కే అంతర్జాతీయ చలనచిత్రోత్సవ పురస్కారాల ప్రకటన
- ఉత్తమ చిత్రం, దర్శకుడు సహా పలు విభాగాల్లో ‘ధురంధర్’ హవా
- ‘సయారా’ చిత్రానికి ఉత్తమ నటిగా అనీత్ పడ్డా
- అంతర్జాతీయ కళాకారిణిగా టేలర్ స్విఫ్ట్‌కు గౌరవం
- కమల్‌హాసన్, ఇళయరాజాలకు విశిష్ట పురస్కారాలు





దానం నాగేందర్‌కు
హైకోర్టు నోటీసులు

ఎన్నిక చెల్లదంటూ విజయారెడ్డి పిటిషన్

తదుపరి విచారణ డిసెంబర్ 5న

.. వివరాలు 2లో



దేశ ప్రతిష్టను దెబ్బతీస్తున్న రాహుల్

భారత ప్రగతిపై తప్పుడు ప్రచారం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

.. వివరాలు 3లో

భూ లీసర్వేకు ఆరు దశల్లో మార్గదర్శకాలు

పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ సీసీఎల్ఏ ఉత్తర్వులు



.. వివరాలు 2లో



2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల తెలంగాణ!

- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యం
- మూడు జోన్లుగా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమానికి పెద్దపీట
- ప్రజాస్వామ్య పరిరక్షణకు రాహుల్ నాయకత్వం అవసరం
- ‘సదరన్ రైజింగ్ సమ్మిట్’లో సీఎం రేవంత్ రెడ్డి

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ‘సదరన్ రైజింగ్ సమ్మిట్ 2026’లో పాల్గొన్న ఆయన, రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు.

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ‘సదరన్ రైజింగ్ సమ్మిట్ 2026’లో పాల్గొన్న ఆయన రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలు, దేశ రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. 2047 నాటికి భారత్‌ను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యంలో తెలంగాణ గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో ‘తెలంగాణ రైజింగ్’ పేరుతో ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్లకు (లక్ష కోట్ల డాలర్లు), 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. దేశ జనాభాలో తెలంగాణ వాటా 2.5 శాతం కాగా, జీడీపీలో రాష్ట్రం ప్రస్తుతం 5 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని, భవిష్యత్తులో ఈ వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యమని చెప్పారు. దేశ పురోగతిలో దక్షిణాది రాష్ట్రాల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. మిగతా 2 లో



పట్టణాల అభివృద్ధికి రూ. 20 వేల కోట్ల ప్రణాళిక!

- అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సహకారంతో భారీ ప్రాజెక్టులకు ప్రతిపాదనలు
- పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి
- సీఎం రేవంత్ రెడ్డి

2

అందుబాటులోకి స్వదేశీ బర్డ్ ఫ్లూ వ్యాక్సిన్

భోపాల్‌లో ఆవిష్కరించిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్!



4

సీఈసీ, ఈసీ నియామక చట్టంపై
విస్తృత విచారణ

ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి బాధ్యత

రీకాల్ పిటిషన్‌పై విడిగా విచారణకు నిరాకరణ

జస్టిస్ శర్మ పదవీ విరమణపై సీజేఐ స్పష్టత



4

రేఖానాయక్ నివాసాలపై ఈడీ, విజిలెన్స్ సోదాలు

- రూ.40.96 కోట్ల సీఎంఆర్ ధాన్యం గోల్‌మాల్
- 9,639 మెట్రిక్ టన్నుల బియ్యం కొరత
- రెండు ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు
- ఖానాపూర్‌లో పోలీసుల భారీ బందోబస్తు

వివరాలు 2లో..



ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలు రేఖానాయక్ సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) వ్యవహారంలో దర్యాప్తు సంస్థల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. సుమారు రూ.40.96 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం గోల్‌మాల్ వ్యవహారంపై ఈడీ, విజిలెన్స్ అధికారులు శుక్రవారం సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు.




వాహనాలపై కులం పేరు కనిపిస్తే చర్యలే!

కుల గుర్తులు, పేర్లు, చిహ్నాల ప్రదర్శనపై గుజరాత్ ప్రభుత్వం నిషేధం

4

సంస్కృతుల కలయికే.. ప్రపంచ శాంతికి రక్ష

- దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడులతో సంబంధాలు బలోపేతం
- షాంఘై సహకార సంస్థ నాగరికతల సంభాషణ వేదికలో ప్రధాని మోదీ
- ప్రాచీన గ్రంథాలు, చారిత్రక పత్రాలను అంకెల రూపంలో భద్రపరచాలని సూచన
- బౌద్ధ క్షేత్రాలు, ప్రాచీన వాణిజ్య మార్గాలతో పర్యాటకాభివృద్ధికి పిలుపు



4



రేఖానాయక్ నివాసాలపై ఈడీ, విజిలెన్స్ సోదాలు

రూ.40.96 కోట్ల సీఎంఆర్ ధాన్యం గోల్‌మాల్

9,639 మెట్రిక్ టన్నుల బియ్యం కొరత

రెండు ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు

ఖానాపూర్‌లో పోలీసుల భారీ బందోబస్తు

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలు రేఖానాయక్ సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) వ్యవహారంలో దర్యాప్తు సంస్థల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. సుమారు రూ.40.96 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం గోల్‌మాల్ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), విజిలెన్స్ అధికారులు శుక్రవారం సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఆమె నివాసంతో పాటు మరో ప్రాంతంలోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించి కీలక రికార్డులను పరిశీలించారు. సత్తెనపల్లిలో రేఖానాయక్‌కు చెందిన ఏఆర్ఎస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు ప్రభుత్వం కేటాయించిన ధాన్యంలో 9,639.962 మెట్రిక్ టన్నుల మేర కొరత ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ తనిఖీల్లో గుర్తించింది. దీని విలువ రూ.40.96 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వ ధాన్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా పక్కదారి పట్టించారనే ఆరోపణలతో గత ఆగస్టులో ఆమెపై బీఎన్ఎస్ సెక్షన్లు 316(2), 316(5), 318(4), నిత్యావసర సరుకుల చట్టం కింద కేసు నమోదైంది. ఈ వ్యవహారంలో అక్రమంగా తరలించిన ధాన్యం ద్వారా వచ్చిన డబ్బు ఎక్కడికి చేరింది? ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరిగాయి? అనే అంశాలపై ఈడీ అధికారులు దృష్టి సారించారు. ప్రభుత్వ ధాన్యం గోల్‌మాల్ వెనుక మనీలాండరింగ్ జరిగిందా అనే కోణంలో పత్రాలు, ఆర్థిక లావాదేవీల వివరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఖానాపూర్‌లో రేఖానాయక్ నివాసం వద్ద భారీగా పోలీసు బలగాలు మోహరించడంతో ఉద్రిక్తత నెలకొంది. సోదాల విషయం తెలుసుకున్న ఆమె అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అరెస్టు చేసే అవకాశం ఉందంటూ ప్రచారం జరగడంతో స్థానికంగా ఉత్కంఠ నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తును కట్టుదిట్టం చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

ఎన్నిక చెల్లదంటూ విజయారెడ్డి పిటిషన్

ఆస్తుల వివరాలు దాచారంటూ ఆరోపణలు

తదుపరి విచారణ డిసెంబర్ 5న

: ఖైరతాబాద్ అసెంబ్లీ ఎన్నికల వివాదంలో మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. 2023 ఎన్నికల్లో ఆయన గెలుపును సవాల్ చేస్తూ దివంగత నేత పీజేఆర్ కుమార్తె, కాంగ్రెస్ నాయకురాలు పి. విజయారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం న్యాయస్థానం విచారణ చేపట్టింది. దానం నాగేందర్‌తో పాటు కేసులోని ఇతర ప్రతివాదులందరికీ నోటీసులు పంపించాలని ఆదేశించింది. ఎన్నికల సమయంలో దాఖలు చేసిన అఫిడవిట్‌లో దానం నాగేందర్ తన ఆస్తులు, ఇతర కీలక వివరాలను ఉద్దేశపూర్వకంగా వెల్లడించలేదని విజయారెడ్డి ఆరోపించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా అఫిడవిట్ సమర్పించినందున ఆయన ఎన్నికను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన తనను ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. పిటిషన్‌తో పాటు అనుబంధ దరఖాస్తులపై విచారణ జరిపిన ధర్మాసనం.. విజయారెడ్డి తరఫు న్యాయవాది వాదనలను ఆలకించింది. అనంతరం దానం నాగేందర్‌తో పాటు ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ప్రతివాదులందరి వాదనలు విన్న తర్వాతే పిటిషన్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసిన హైకోర్టు, తదుపరి విచారణను డిసెంబర్ 5కు వాయిదా వేసింది.

భూ రీసర్వేను గడువులోగా పూర్తి చేయాలి: పొంగులేటి

రైతుల సమక్షంలోనే భూముల కొలతలు

రాష్ట్రంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన భూ రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు తన భూమిపై స్పష్టమైన, వివాదాలకు తావులేని హక్కులు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూముల సరిహద్దులు, విస్తీర్ణం, క్షేత్రస్థాయి స్వాధీనం, రెవెన్యూ రికార్డుల్లోని వివరాల మధ్య ఉన్న వ్యత్యాసాలను శాస్త్రీయంగా, పారదర్శకంగా గుర్తించి పక్కా రికార్డులు రూపొందించాలని సూచించారు. రీసర్వే ప్రక్రియలో రైతులనే కేంద్రబిందువుగా తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వారి సమక్షంలోనే భూములను కొలవడంతో పాటు, ప్రతి దశలో చేపడుతున్న పనులపై పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులకు సూచించారు. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ) మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. సాధారణ పరిపాలనా కార్యక్రమంగా కాకుండా ప్రత్యేక లక్ష్యంతో ఈ ప్రక్రియను చేపట్టి, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు. తెలంగాణ సర్వే మరియు సరిహద్దుల చట్టం-1923, తెలంగాణ భూ భారతి (భూమిలో హక్కుల రికార్డు) చట్టం-2025 నిబంధనలకు అనుగుణంగా రీసర్వే చేపట్టాలని తెలిపారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొంగులేటి ఆదేశించారు.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల తెలంగాణ!

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు కల్పించే ఉద్దేశంతో తెలంగాణను మూడు జోన్లుగా విభజించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు వంటి కీలక ప్రాజెక్టులు పట్టణాలు, గ్రామాలు, పారిశ్రామిక ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలు, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో రాజకీయ విభేదాలను పక్కనపెట్టి అందరూ సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఇందిరమ్మ ఫ్యామిలీ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. ఉస్మానియా ఆసుపత్రి, నిమ్స్, టిమ్స్ ద్వారా వైద్య రంగంలో వసతులను విస్తరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దేశంలో పెరుగుతున్న నిరంకుశ పోకడలను ఎదుర్కొనేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించడంతో పాటు సామాన్యుల సంక్షేమానికి కృషి చేయాలంటే దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎన్నో త్యాగాలు చేసిందని గుర్తుచేస్తూ, ప్రజలకు పాలకులుగా కాకుండా సేవకులుగా వ్యవహరించాలన్నదే తమ విధానమని చెప్పారు. మతం ఆధారంగా ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అసత్య ప్రచారానికి బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీని వేదికగా చేసుకుంటోందని విమర్శించారు. ప్రధాని మోదీ పట్ల ప్రజల్లో ఉన్న భయాన్ని యువతరం తొలగించిందని, ఆయన విదేశీ పర్యటనలపై ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ప్రజల తరఫున పోరాడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తుందన్న ప్రశ్నకు స్పందిస్తూ, ఆ పార్టీకి భవిష్యత్తే లేదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రేక్షక పాత్రకే పరిమితమైందని, ప్రధాన రాజకీయ పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్యే కొనసాగుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



పట్టణాల అభివృద్ధికి రూ. 20 వేల కోట్ల ప్రణాళిక!

- అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సహకారంతో భారీ ప్రాజెక్టులకు ప్రతిపాదనలు
- వరంగల్ నగరంలో భూగర్భ డ్రైనేజీ, వరదనీటి పారుదల వ్యవస్థల అభివృద్ధి
- శుద్ధి చేసిన మురుగునీటిని పరిశ్రమలకు వినియోగించేలా ప్రత్యేక విధానం
- వ్యర్థాల నుంచి 12 మెగావాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక
- పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి: సీఎం రేవంత్ రెడ్డి



రాష్ట్రంలోని పట్టణాలను ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసేందుకు దాదాపు రూ. 20 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వాతావరణ మార్పులను తట్టుకునేలా, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా పట్టణాల అభివృద్ధి జరగాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పురపాలక శాఖ రూపొందించిన ప్రతిపాదనలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆయన సమీక్షించారు. ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడుల బ్యాంకు, జర్మనీకి చెందిన కేఫ్‌డబ్ల్యూ బ్యాంకుతోపాటు దేశీయ ఆర్థిక సంస్థల సహకారంతో ఈ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించినట్లు అధికారులు వివరించారు. వరంగల్ నగరంలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, వర్షపు నీటి పారుదల వ్యవస్థల అభివృద్ధిపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. చారిత్రక వరంగల్ కోట చుట్టూ ఉన్న కందకాన్ని పునరుద్ధరించడం, హనుమకొండలో కేంద్ర వాణిజ్య ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం వంటి ప్రతిపాదనలను సీఎం పరిశీలించారు. పట్టణాల్లో వరద ముప్పును తగ్గించడంతోపాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలకు, ముఖ్యంగా వస్త్ర పరిశ్రమల పార్కులకు సరఫరా చేయడం ద్వారా మంచినీటి వనరులపై ఒత్తిడిని తగ్గించవచ్చని వివరించారు. పట్టణాల్లో తాగునీటి సరఫరా, శుద్ధి, పంపిణీ వ్యవస్థల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని సీఎం ఆదేశించారు. సాధ్యమైనంత వరకు పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించుకోవాలని సూచించారు. వరంగల్ మెగా సిటీ ఆర్థిక ప్రాంతం పరిధిలో వ్యర్థాల నుంచి 10 నుంచి 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదనను కూడా సీఎం సమీక్షించారు. జీవ ఇంధన వాయువు ఉత్పత్తి, ప్లాస్టిక్ వ్యర్థాల పునర్వినియోగ కేంద్రాల ఏర్పాటుపైనా చర్చించారు. పట్టణాల్లో కర్బన ఉద్గారాలను తగ్గించడం, నీటి వనరులను సంరక్షించడం, వరదల నివారణతోపాటు పురపాలక సంస్థల నిర్వహణ వ్యయాన్ని తగ్గించడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యమని అధికారులు వివరించారు. అభివృద్ధితోపాటు పర్యావరణ సమతుల్యతను కాపాడేలా ప్రణాళికలను రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

భూ రీసర్వేకు ఆరు దశల్లో మార్గదర్శకాలు

- పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ సీసీఎల్ఏ ఉత్తర్వులు
- సర్వేకు ముందు గ్రామసభలు, రైతులకు నోటీసులు
- కొలతల్లో తేడాలుంటే వెంటనే రైతులకు సమాచారం
- అభ్యంతరాల పరిష్కారానికి ప్రత్యేక శిబిరాలు



రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా నిర్వహించేందుకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) లోకేష్ కుమార్ సమగ్ర మార్గదర్శకాలు జారీ చేశారు. తెలంగాణ సర్వే, సరిహద్దుల చట్టం-1923, తెలంగాణ భూ భారతి చట్టం-2025 నిబంధనలకు అనుగుణంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, సర్వే అధికారులు ఈ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. గ్రామంలో రీసర్వే ప్రారంభమైనప్పటి నుంచి తుది గెజిట్ నోటిఫికేషన్ జారీ, భూ భారతి పోర్టల్‌లో రికార్డుల నవీకరణ వరకు మొత్తం ప్రక్రియను ఆరు దశలుగా విభజించారు. రాష్ట్రంలోని 32 జిల్లాల్లో ప్రభుత్వం భూముల రీసర్వే చేపట్టింది. ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల్లో నమోదైన విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ విస్తీర్ణానికి మధ్య వ్యత్యాసాలు ఉండటంతోపాటు, రికార్డుల్లోని వివరాలకు రైతుల భౌతిక స్వాధీనానికి మధ్య కూడా తేడాలున్నాయి. ఈ పరిస్థితుల్లో సర్వేను లోపభూయిష్టంగా నిర్వహిస్తే కొత్త వివాదాలు తలెత్తే ప్రమాదం ఉందని గతంలో పలు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో సీసీఎల్ఏ తాజాగా స్పష్టమైన విధివిధానాలను విడుదల చేశారు.

సర్వేకు ముందస్తు ఏర్పాట్లు

రీసర్వే బృందాలు భూ భారతి పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసిన ఫీల్డ్ రిజిస్టర్లు, తాజా పహాణీ ప్రతులను వెంట తీసుకెళ్లాలి. ఫీల్డ్ రిజిస్టర్‌లోని ఒకటి నుంచి తొమ్మిది కాలమ్స్ వరకు క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా పూర్తి చేయాలి. పట్టాదారుల పేర్లు, సర్వే నంబర్లు, ఖాతా నంబర్లు, భూమి విస్తీర్ణాన్ని రికార్డులతో సరిపోల్చాలి. సర్వే ప్రారంభానికి ముందే తహశీల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించాలి. గ్రామంలో దండోరా వేయించి రైతులకు రీసర్వే ఉద్దేశం, విధానం గురించి వివరించాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులను కూడా భాగస్వాములను చేయాలి. క్షేత్రస్థాయి సర్వే తేదీకి కనీసం నాలుగు రోజుల ముందే సంబంధిత పట్టాదారులకు నోటీసులు అందించాలి. సర్వేకు రెండు రోజుల ముందు రైతులకు జెండాలు ఇచ్చి, తమ భూముల సరిహద్దు మూలల్లో వాటిని నాటించాలని సూచించాలి. ప్రభుత్వ భూముల సర్వే సమయంలో గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో ఫారం-9 సాధారణ నోటీసును ప్రదర్శించాలి. చెరువులు, కుంటలు, అటవీ భూములు, ఇతర శాఖలకు కేటాయించిన స్థలాలకు సంబంధించి ఆయా శాఖలకు ఫారం-10 నోటీసులు జారీ చేయాలి. వాటి సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలి.

కొలతల వివరాలు వెంటనే తెలియజేయాలి

ప్రతి భూకమతం కొలతలు పూర్తయిన వెంటనే క్షేత్రస్థాయిలో గుర్తించిన వాస్తవ విస్తీర్ణాన్ని సంబంధిత పట్టాదారుకు తెలియజేయాలి. రెవెన్యూ రికార్డుల్లో నమోదైన విస్తీర్ణానికి, సర్వేలో తేలిన విస్తీర్ణానికి మధ్య తేడాలుంటే వాటిని వెంటనే రైతు దృష్టికి తీసుకెళ్లాలి. తగిన వివరణ ఇచ్చేందుకు, సంబంధిత పత్రాలు సమర్పించేందుకు అవకాశం కల్పించాలి. దీనివల్ల సర్వే ఫలితాలపై రైతులకు స్పష్టత ఏర్పడుతుందని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఫీల్డ్ రిజిస్టర్‌లోని రీమార్కుల కాలమ్‌లో క్షేత్రస్థాయి పరిస్థితులను స్పష్టంగా నమోదు చేయాలి. విస్తీర్ణంలో మార్పులకు కారణాలు, ఉమ్మడి ఖాతాలు, ఎల్‌పీఎం వివరాలు, పేర్లలో తప్పులు, పట్టాదారు భూమిని స్వాధీనంలో ఉంచుకోని పరిస్థితులు తదితర అంశాలను పేర్కొనాలి. నమోదు చేసే వ్యాఖ్యలు నిర్దిష్టంగా, వాస్తవ పరిశీలనలకు అనుగుణంగా ఉండాలి. అస్పష్టమైన, ఆధారాలు లేని వ్యాఖ్యలకు తావివ్వకూడదు. ఈ వివరాలను అనంతరం భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయాలి.

ఆరు రకాల సమస్యలపై ప్రత్యేక దృష్టి

సర్వే సందర్భంగా రికార్డుల్లోని విస్తీర్ణానికి, భౌతికంగా కొలిచిన విస్తీర్ణానికి మధ్య పెరుగుదల, తగ్గుదల వంటి తేడాలను గుర్తించాలి. ఒకే ఖాతాకు సంబంధించి ఉమ్మడి ఎల్‌పీఎంలు ఉన్న కేసులు, ఒకే ఎల్‌పీఎం కలిగిన ఉమ్మడి ఖాతాలు, బహుళ ఎల్‌పీఎంలతో కూడిన ఉమ్మడి ఖాతాలను పరిశీలించాలి. పట్టాదారుల పేర్లలో వ్యత్యాసాలు, భూమి పట్టాదారు భౌతిక స్వాధీనంలో లేకపోవడం, పహాణీలో పేరు నమోదై ఉన్నప్పటికీ సర్వే సమయంలో సంబంధిత వ్యక్తి క్షేత్రస్థాయిలో కనిపించని సందర్భాలను కూడా ప్రత్యేకంగా నమోదు చేయాలి.

తహశీల్దార్లకు కీలక బాధ్యతలు

క్షేత్రస్థాయి నివేదికలు, డ్రాఫ్ట్ కోరిలేషన్ స్టేట్‌మెంట్లను తహశీల్దార్లు పరిశీలించి కేసులను వర్గీకరించాలి. విస్తీర్ణం సరిపోయినవి, తక్కువ లేదా ఎక్కువగా నమోదైనవి, పట్టాదారు స్వాధీనంలో లేనివి, పహాణీలో పేరు లేకున్నా భూమిని అనుభవిస్తున్నవి, సింగిల్, జాయింట్ ఖాతాలు, ఎల్‌పీఎం సమస్యలు తదితర అంశాలతో మొత్తం ఎనిమిది రకాల కేసులను గుర్తించాలి. ఈ పరిశీలనను మూడు నుంచి నాలుగు రోజుల్లో పూర్తి చేయాలి. రికార్డులకు, వాస్తవ విస్తీర్ణానికి మధ్య తేడాలున్న గ్రామాల్లో మూడు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి. తహశీల్దార్, గ్రామ పెద్దలు, సంబంధిత రైతులు, పొరుగు భూయజమానులతో సమావేశమై సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రయత్నించాలి. ఉమ్మడి ఖాతాలు, జాయింట్ ఎల్‌పీఎంలు ఉన్న రైతులు పరస్పర అంగీకారంతో భూమిని విభజించుకుని వ్యక్తిగత ఖాతాలు పొందేలా ప్రోత్సహించాలి. ఆమోదించిన మార్పుల అనంతరం మండల సర్వేయర్ సెక్షన్ 9(2) కింద నోటీసులు జారీ చేస్తారు.

ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి తనిఖీలు

సెక్షన్ 9(2) నోటీసులు జారీ చేసిన తర్వాత అప్పీల్ గడువులో అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పర్యటించాలి. రైతులు లేవనెత్తిన అభ్యంతరాలను పరిశీలించి, భౌతిక స్వాధీనానికి, రెవెన్యూ రికార్డులకు మధ్య ఉన్న వ్యత్యాసాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. అప్పీల్ సమయంలో వచ్చిన మార్పులు, ఉమ్మడి ఎల్‌పీఎంల విభజన, పరస్పర అంగీకారంతో చేపట్టిన విస్తీర్ణ సవరణలను సర్వే ఫైళ్లు, కోరిలేషన్ స్టేట్‌మెంట్లలో నమోదు చేయాలి. చట్టబద్ధమైన అప్పీల్ గడువు ముగిసి, అభ్యంతరాలన్నీ పరిష్కారమైన తర్వాత ఆర్డీఓ ముందస్తు అనుమతితో సర్వే, భూ రికార్డుల అసిస్టెంట్ డైరెక్టర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే సెక్షన్ 13 కింద జిల్లా గెజిట్‌లో తుది నోటిఫికేషన్ ప్రచురిస్తారు.

భూ భారతి పోర్టల్‌లో రికార్డుల నవీకరణ

తుది గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన వెంటనే సంబంధిత తహశీల్దార్ తెలంగాణ భూ భారతి చట్టం-2025లోని సెక్షన్ 4 నిబంధనల ప్రకారం రెవెన్యూ రికార్డులను స్వయంచాలకంగా నవీకరించాలి. రీసర్వేలో ఖరారైన మార్పులన్నీ ఆర్వోఆర్ రికార్డుల్లో సక్రమంగా నమోదయ్యేలా చూడాలి. భూ భారతి పోర్టల్‌లోనూ ఆ వివరాలు ప్రతిబింబించాలని సీసీఎల్ఏ ఆదేశించారు. విస్తీర్ణాల సవరణతోపాటు భూ రికార్డుల్లో మార్పులు చేసే ప్రక్రియ చట్టంలోని నిబంధనలు, నిర్దేశిత విధానాలకు అనుగుణంగానే జరగాలని స్పష్టం చేశారు.

‘నషా ముక్త్ భారత్ అభియాన్’ ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,



సికె.న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్ శుక్రవారం స్థానిక ఆదిలాబాద్ బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో నిర్వహించిన ‘నషా ముక్త్ భారత్ అభియాన్ ‘మిషన్ స్పందన్’ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రచార రథాన్ని ప్రారంభించారు.వ్యసన రహిత సమాజ నిర్మాణం “నషా ముక్త్ తెలంగాణ” లక్ష్యంగా ప్రజల్లో విస్తృత చైతన్యం కల్పించేందుకు ఈ ప్రచార రథాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు దురలవాట్లు యువత భవిష్యత్తును, కుటుంబ వ్యవస్థను నాశనం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యసన రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రభుత్వ విభాగాలు సంయుక్తంగా చేపడుతున్న ఈ ప్రచార కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జ్యోతి, బీకే రేవతి, పుష్ప, గీత, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ 5.లక్షల జీవిత బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్



సి కెన్ న్యూస్ ప్రతినిధి ఇల్లందు. (జి కళ్యాణ్) నవంబర్ 20. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకుపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ?5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం జరజరుగుతుంద ఈ పథకంపై టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్,ఎంపీడీఓ శ్రీదేవి,ఎమ్మార్వో వీరభద్రం,ప్రజలకు పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు,ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జీవిత బీమా పథకానికి సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని ప్రజలు చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వమే పూర్తి బీమా ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తుందని స్పష్టం చేశారు.దీని గడువు నెల రోజుల వరకు ఉంటుందని స్పష్టం చేసారు.
పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి,కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని వివరించారు.ప్రభుత్వమే బీమా ప్రీమియం భారం భరిస్తూ ప్రజల కుటుంబాలకు ?5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోయగూడెం ఉపసర్పంచ్ అనుష,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం ఉమా సురేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళ సంఘ భవనాన్ని ప్రారంభించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు

- మహిళల అభివృద్ధి నావంతు కృషి చేస్తా



సికె.న్యూస్. గుడిహత్నూర్:గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామంలో నూతనంగా రూ. 10 లక్షలతో నిర్మించిన గ్రామ మహిళ సంఘ భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు హాజరయి జాయింట్ కలెక్టర్ గారితో కలిసి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళ సంఘ భవన ఆవరణలో మొక్కను నాటి ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ... మహిళా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామం ఐక్యతతో ఉండాలన్నారు. గ్రామంలో కావల్సిన అభివృద్ధి కొరకు తప్పకుండా నిధులు మంజూరు చేస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, ఏపీఓ, సర్పంచ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమాలి

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా
- అర్హులైన ప్రతి ఒక్కరూ పథకంలో నమోదు చేసుకోవాలి
- బోథ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పిలుపు



సికె.న్యూస్.బోథ్:తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవనుందని బోథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.
మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ప్రారంభించిన ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనుండగా, బీమా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించనుందని తెలిపారు.
కుటుంబానికి ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తి అనుకోకుండా మరణించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఆదుకోవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రైతులు, మహిళలు, పేద కుటుంబాల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా కుటుంబాలకు అదనపు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.
బోథ్ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి నమోదు ప్రక్రియలో సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోథ్ సర్పంచ్ కుర్మె అన్నపూర్ణ మహేందర్, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపుల సత్యనారాయణ, ఉపసర్పంచ్ పుండ్రు విజయ రాజారెడ్డి, బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు నరసింహ దాస్, కౌసర్, సన్నీ రెడ్డి, షేక్ షకీర్, ఎంపీడీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి అశోక్ జాదవ్, ఏపీవో జగదే రావు తదితరులు పాల్గొన్నారు.
ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడం, ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడం, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే కాంగ్రెస్ ప్రజాపాలన లక్ష్యమని బోథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

పీజీ రేడియాలజీలో సీటు సాధించిన మితిలేష్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారితో కలిసి ఘనంగా సన్మానించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



సికె.న్యూస్.బోథ్:జిల్లా విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ఎంతో గర్వకారణం -- డా. నరేష్ జాదవ్ బోథ్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ కుమారుడు మితిలేష్, హైదరాబాద్ నగరంలోని సనత్ నగర్ ఈఎస్ఐ (జూ×) ఆసుపత్రిలో పీజీ (గ్రా+) రేడియాలజీ విభాగంలో సీటు సాధించడం పట్ల ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (ణజజ) అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మితిలేష్‌కు స్వీట్ తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ వంటి వెనుకబడిన ప్రాంతానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీపడి, ఇలా వైద్య విద్యలో ఉన్నత కోర్సుల్లో సీట్లు సాధించడం నాకు ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగిస్తోంది. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించడంతో పాటు, ఆర్థికంగా స్థిరపడి తమ కుటుంబాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి. ముఖ్యంగా వైద్య రంగంలోకి అడుగుపెడుతున్న మితిలేష్, భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాను” అని అన్నారు.
విద్యార్థుల భవిష్యత్తుకు, ఉన్నత చదువులకు తమ వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లె పూల నరసయ్య గారు, మాజీ డిసిసి సాజిద్ ఖాన్ ,ఆదిలాబాద్ పట్టణ 33 వ వార్డు కౌన్సిలర్ మహబూబ్ , 14వ వార్డు ప్రెసిడెంట్ జాదవ్ రాదేశం, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా సీఎం సహాయ నిధి -- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది -- డా. నరేష్ జాదవ్

సికె.న్యూస్. గుడిహత్నూర్:ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని శాంతాపూర్, కోలారి గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన చెక్కులను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (ణజజ) అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాంతాపూర్ గ్రామానికి చెందిన లగాడే ఈశ్వర్ గారికి రూ.60,000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. అలాగే కోలారి గ్రామానికి చెందిన ముండే నందకిషోర్ గారికి రూ.60,000/- విలువైన చెక్కును అందించారు.ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ...
పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.
ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ వినియోగానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, రైతులకు రైతు భరోసా, అర్హులైన వారికి ఆసరా పింఛన్లు వంటి ప్రజోపయోగ కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని వివరించారు.
ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని లిడా. నరేష్ జాదవ్ తెలిపారు.
ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటూ, ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.
ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గుడిహత్నూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడసం దౌలత్ రావు , శాంతాపూర్ సర్పంచ్ లిసబ్లే పత్తు సింగ్, ఉప సర్పంచ్ కరాడ్ రవి,మండల ఉపధ్యక్షులు మొయితే మారుతీ, దుబ్బాక నరేష్, సూర్యగూడ సర్పంచ్ రహీం, ఉమ్రి సర్పంచ్ భరత్, మండల మైనార్టీ అధ్యక్షులు సమీర్ ఖాన్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగ్ నాథ్ అప్ప, కోలారి మాజీ సర్పంచ్ బాలాజీ పటేల్,ఆడే జైపాల్, బోరిగాం మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి,బ్రహ్మానంద్, కాగ్నే రామ్ కిషన్, శ్యామ్, యోగి, మరియు మండల పిఎసి మెంబర్స్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మనూరు మండలంలో (టీ యు సి సి) యూనియన్‌లో చేరిన 55 మంది గ్రామపంచాయతీ కార్మికులు



నవంబర్ (20) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.సంగారెడ్డి జిల్లా మనూరు మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 55 మంది గ్రామపంచాయతీ కార్మికులు ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ (టీ యు సి సి) యూనియన్‌లో చేరారు.ఈ సందర్భంగా నూతనంగా యూనియన్‌లో చేరిన కార్మికులకు యూనియన్ తరఫున ఐడీ కార్డులను అందజేయడం జరిగింది.
గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా గ్రామాల్లో ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, వారి సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని (టీ యు సి సి)జిల్లా నాయకులు చిరంజీవి అన్నారు.
కార్మికులకు కనీస వేతనాలు, పెండింగ్ వేతనాల చెల్లింపు, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సమస్యల పరిష్కారం కోసం (టీ యు సి సి)నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.
కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా (టీ యు సి సి)నిరంతరం కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో దయానంద్ మహిపాల్ ప్రమోద్ అంజి రాములు బాలయ్య మాణిక్యం దావీద్ ప్రవీణ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారుద

అనంతసాగర్ గ్రామంలో డ్వాక్రా మహిళల భవన నిర్మాణానికి శంకుస్థాపన



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.అనంతసాగర్ గ్రామంలో డ్వాక్రా మహిళల సౌకర్యార్థం రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న భవన నిర్మాణానికి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ జడ ప్రమీలతో కలిసి శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమంలో స్థలదాత నూతలపాటి వెంకటేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ కడియాల లక్ష్మయ్య, గ్రామ మాజీ సర్పంచ్ చల్ల అచ్చయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సింగారపు రవి, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరు కోటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలు ఎస్కే కాసిం, ఆలస్యం బసవయ్య, వార్డు సభ్యులు పత్తిపాటి ముకుందరావు, వేల్పుల వీరయ్య, జడ సుధాకర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ మండల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ -- ఎమ్మెల్యే పాయల్ శంకర్
- అర్హులైన ప్రతి కుటుంబం పథకంలో నమోదు చేసుకోవాలి - - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:ఆర్థికంగా వెనుకబడిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (xఖజీద్వీ)ను శుక్రవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని యపల్ గూడ గ్రామంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, కుటుంబానికి అండగా నిలిచే ప్రధాన సంపాదనపరుడు అనుకోని పరిస్థితుల్లో మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఈ పథకం భరోసా కల్పిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నమోదు ప్రక్రియలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డులో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించి అర్హులైన వారందరినీ పథకంలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

రేషన్ కార్డు ఉన్న కుటుంబాలతో పాటు రేషన్ కార్డు లేని కుటుంబాలు సైతం ఆధార్ ఓటీపీ ద్వారా కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. డేటా అందుబాటులో లేదనే కారణంతో ఏ ఒక్క అర్హుడినీ నమోదు శిబిరాల నుంచి వెనక్కి పంపించరాదని అధికారులకు సూచించారు. నమోదు శిబిరాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు తాగునీరు, విద్యుత్, ఇంటర్నెట్ వంటి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు జిరాక్స్, కుటుంబ సభ్యుల వివరాలు, నామినీ వివరాలతో శిబిరాలకు హాజరుకావాలని సూచించారు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను నమోదు చేసిన సందర్భంలో క్లెయిమ్ వాటాల మొత్తం 100 శాతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పథకంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో డప్పు చాటింపు, ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ సాయంత్రం శిబిరాల్లో జరిగిన నమోదు వివరాలు, పురోగతిపై నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఎంపీడీవో వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి నజిమ, స్థానిక సర్పంచ్ నిరోస, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

- యాపల్‌గూడలో గ్రంథాలయం, గ్రామ సమాఖ్య (వీఓ), ఏసీ సామాజిక భవనాలను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పాయల్ శంకర్



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్:గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గ్రామాల్లో నిర్మిస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేలా ఉండాలని పేర్కొన్నారు.

శుక్రవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని యాపల్‌గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయం, గ్రామ సమాఖ్య (వీఓ) భవనం, ఏసీ సామాజిక భవనాలను స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం భవనాలను పరిశీలించి వాటి వినియోగం గురించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులు నూతనంగా నిర్మించిన గ్రామ సమాఖ్య భవనాన్ని సద్వినియోగం చేసుకొని సంఘాల కార్యకలాపాలను మరింత విస్తరించుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా సమష్టిగా కృషి చేయాలన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సామాజిక భవనం గ్రామ ప్రజలకు శుభకార్యాలు, ఇతర సామూహిక కార్యక్రమాల నిర్వహణకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, యాపల్‌గూడ గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్షలైన గ్రంథాలయం, గ్రామ సమాఖ్య భవనం, ఏసీ సామాజిక భవనం అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రమేశ్, ఎంపీడీఓ వంశీకృష్ణ, స్థానిక సర్పంచి నిరోష, పంచాయతీ కార్యదర్శి నజీమా, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి



సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు. (జి కళ్యాణ్) నవంబర్ 20.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని చర్లపెల్లి గ్రామానికి చెందిన కోరం మధు చందన్ ట్రాక్టర్ అదుపుతప్పి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం ఉమా -- సురేందర్ మృతుడి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ం

ఇందిరమ్మ కుటుంబ 5.లక్షల జీవిత బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్



సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు. (జి కళ్యాణ్) నవంబర్ 20.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ?5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం జరజరుగుతుంద ఈ పథకంపై టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్,ఎంపీడీఓ శ్రీదేవి,ఎమ్మార్వో వీరభద్రం,ప్రజలకు పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు,ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జీవిత బీమా పథకానికి సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని ప్రజలు చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వమే పూర్తి బీమా ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తుందని స్పష్టం చేశారు.

దీని గడువు నెల రోజుల వరకు ఉంటుందని స్పష్టం చేసారు. పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి,కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని వివరించారు.ప్రభుత్వమే బీమా ప్రీమియం భారం భరిస్తూ ప్రజల కుటుంబాలకు ?5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోయగూడెం ఉపసర్పంచ్ అనుష,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం ఉమా సురేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం,

సర్పంచ్ మద్దెల వనజ స్వామి,



సీ కే న్యూస్ చేగుంట :గొడుగుపల్లిలో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని గొడుగుపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి నిర్వహించారు, దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 27 చేయూత పింఛన్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌తో పాటు, 10 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను సర్పంచ్ మద్దెల వనజ స్వామి అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. గొడుగుపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

దుబ్బాక నియోజకవర్గ నాయకుల సహకారంతో పాటు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి గొడుగుపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు.

అలాగే త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించేందుకు కృషి చేసి, అర్హులైన నిరుపేదలకు అందిస్తామని ఆమె తెలిపారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ మద్దెల వనజ స్వామి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెలస్వామి ఉప సర్పంచ్ దుర్గని దీపికా మధుసూదన్ పంచాయతీ కార్యదర్శి మల్లేశంవార్డు సభ్యులు దుర్గని నరసింహులు దుద్దెడ లక్ష్మి మంత్రి కరుణాకర్ అంగన్వాడీ టీచర్స్ రేఖ నాగరాజు ఎఫ్ఏ శ్రీనివాస్ నల్ల నరేష్ మలని రాజు తదితరులు ఉన్నారు

లింగరాజుపల్లిలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయానికి విద్యుత్ వెలుగులు

- భక్తుల సౌకర్యార్థం విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు



సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు. నవంబర్ 20.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో గత 40 సంవత్సరాలుగా గౌడ కులస్తుల ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఆలయం గ్రామానికి కొంత దూరంలో ఉండటంతో భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన గ్రామ సర్పంచ్ బోడిగె లింగస్వామి అధికారుల సహకారంతో పీర్ల కొట్టం నుంచి కాటామయ్య గుడి వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించి, వైరింగ్‌తో పాటు వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో ఆలయానికి వెళ్లే భక్తులకు రాత్రి వేళల్లో ఇబ్బందులు తొలగనున్నాయి. ప్రజాప్రతినిధుల చొరవతో ఆలయ మార్గంలో వెలుగులు నిండటంపై గ్రామస్తులు, గౌడ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు గౌడ కులస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు

- ్రానజ ని తనిఖీ చేసిన ఏజెన్సీ డీఎంహెచ్‌వో
- సిబ్బందికి పలు సూచనలు
- ఏజెన్సీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్



సికె న్యూస్ నవంబర్ 20 మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి :మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఏజెన్సీ డీఎంహెచ్‌వో (ఐటీడీఏ) క్రాంతికుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ వరుణ్‌కు పలు కీలక సూచనలు చేశారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో వైద్య ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్, ఆర్‌బీఎస్‌కే (=దీఖ) సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి చేను లొభారీ కొండ చిలువ 70 కిలోల పైతాన్ ను పట్టుకున్న అటవీ సిబ్బంది

నేరడ గ్రామంలో పత్తి చేనులోకూలీలకు ఎదురైన వన్యప్రాణి
సర్పంచ్ :నేతాజీ చొరవతో సురక్షితంగా పట్టివేత

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి..నేరడ గ్రామ రెవెన్యూ పరిధిలోని పత్తి చేనులో ఉన్న వన్యప్రాణి భారీ పైతాన్ కొండచిలువను గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ చూసిన మేరకు కాపాడిన,ఫారెస్ట్ సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శి,కూలీలు,స్థానికులు

ఒక రైతు పత్తి చేనులో ఈ రోజు పత్తి తీస్తున్న కూలీలకు భారీ పైతాన్ కొండచిలువ కనిపించడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురై అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ ఘటన చింతకాని మండలం నేరడ గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీ గంగమ్మ గుడి సమీపంలో చోటుచేసుకుంది.పత్తి చేనులో పని చేస్తున్న కూలీలకు భారీ కొండచిలువ కనిపించడంతో వారు భయంతో చేను నుంచి బయటకు వచ్చి గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీకి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సర్పంచ్ అటవీ శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చారు.దీంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి స్థానికుల సహాయంతో చేనులో నక్కి ఉన్న భారీ పైతాన్ కొండచిలువ 70 కేజీల బరువున్న వన్యప్రాణిని పట్టుకున్నారు.కొండచిలువ ఇటీవల ఏదైనా జంతువును ఆహారంగా తీసుకుని ఉండవచ్చని, విశ్రాంతి కోసం చేనులోకి వచ్చి ఉండవచ్చని అటవీ సిబ్బంది అభిప్రాయపడుతున్నారు.భారీ కొండచిలువను అటవీ సిబ్బంది సురక్షితంగా పట్టుకోవడంతో కూలీలతో పాటు గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి అర్జున్ సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరావు గ్రామ ఉప సర్పంచ్ కోట బాలేష్ చెవుల తిరుపతిరావు గ్రామపంచాయతీ సిబ్బంది కనకపూడి శంకర్రావు గుజ్జర్ల శంకర్రావు తదితరులు ఉన్నారు



కర్నాల్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన, జిల్లా కలెక్టర్



(సీ కే న్యూస్) చేగుంట /చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పథకం యొక్క ప్రాముఖ్యత, కుటుంబాలకు జీవిత బీమా ద్వారా కలిగే ఆర్థిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి హిమ భార్గవి, ఎంపీడీవో టి. చిన్నారెడ్డి, ఎంపీవో ఏ. ప్రకాష్, తహసీల్దార్ బాలలక్ష్మి, ఏపీఎం దుర్గాప్రసాద్, గ్రామ సర్పంచ్ దుర్గాదేవి, ఉపసర్పంచ్ బాల శివ, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, మహిళా సంఘ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పుష్పలత, కుమార్, కృష్ణ, కంప్యూటర్స్, మండల ప్రజా పరిషత్ సిబంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు వీడ్కోలు.. బీఆర్ఎస్‌లోకి వీ. హన్మ నాయక్ అడుగులు



- బంజారా గిరిజనుల రాజకీయ గుర్తింపు, ఆత్మగౌరవమే ప్రధాన లక్ష్యం
- 15 ఏళ్ల కాంగ్రెస్ అనుబంధానికి ముగింపు.. కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసం
- కడ్తాల్‌లో విలేకరుల సమావేశంలో రాజకీయ నిర్ణయం ప్రకటించిన హన్మ నాయక్

సి కె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ రాజకీయాల్లో బంజారా గిరిజనుల రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక గుర్తింపు అంశాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. గిరిజన సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వీ. హన్మ నాయక్ తన రాజకీయ భవిష్యత్తుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. సుమారు 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీతో కొనసాగిన రాజకీయ అనుబంధానికి ముగింపు పలుకుతూ, ఆ పార్టీని వీడి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో చేరాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. మైదాన ప్రాంత బంజారా గిరిజనులకు రాజకీయంగా సముచిత గుర్తింపు, ప్రాతినిధ్యం, గౌరవం లభించాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, కేటీఆర్ నాయకత్వంలోనూ పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.కడ్తాల్‌లో మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీ. హన్మ నాయక్ తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం గత 15 సంవత్సరాలుగా ఎంతో నిబద్ధతతో పనిచేశామని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి రాజకీయంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నామని గుర్తుచేశారు. పార్టీ బలోపేతం కోసం తాను, తన కుమారుడు నరేష్ నాయక్ ఎంతో శ్రమించామని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రోజుకు దాదాపు 20 గంటలపాటు పార్టీ కార్యక్రమాల్లో పనిచేశామని వివరించారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ బంజారా గిరిజన సమాజానికి ఆశించిన స్థాయిలో గుర్తింపు, రాజకీయ ప్రాధాన్యత లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన గిరిజన నాయకులకు తగిన అవకాశాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రాజకీయాల్లో పనిచేస్తున్నప్పటికీ మైదాన ప్రాంత బంజారా నాయకత్వానికి చట్టసభల్లో తగిన స్థానం దక్కడం లేదని పేర్కొన్నారు.

15 ఏళ్ల అనుబంధం.. గిరిజన నాయకత్వానికి గుర్తింపు ఏదీ?

కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉన్నప్పటికీ బంజారా గిరిజనుల రాజకీయ ఎదుగుదలకు ఆశించిన ప్రోత్సాహం లభించలేదని హన్మ నాయక్ అన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు గిరిజన నాయకులు పార్టీ కోసం పనిచేస్తున్నా వారికి తగిన రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మైదాన ప్రాంతాల్లో నివసించే బంజారా గిరిజనులకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థాయిల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గిరిజన సమాజం కేవలం ఓటు బ్యాంకుగా మిగిలిపోకుండా రాజకీయ నిర్ణయాల్లో భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

సిద్ధాపూర్, ఫ్యూచర్ సిటీ భూబాధితుల సమస్యలపై పోరాటం

ఇటీవల సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ సమస్యతో పాటు ఫ్యూచర్ సిటీ పరిధిలో భూములు కోల్పోతున్న బాధితుల సమస్యలపై బంజారా గిరిజన నాయకులతో కలిసి పోరాటం చేసినట్లు హన్మ నాయక్ తెలిపారు. గిరిజన రైతుల భూములు, జీవనాధారం, హక్కుల పరిరక్షణ కోసం అనేక ప్రయత్నాలు చేశామని పేర్కొన్నారు. హుస్సేన్ నాయక్‌తో పాటు సంబంధించిన రాజకీయ, సంస్థాగత అంశాలను కూడా ప్రభుత్వం, పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. అయినప్పటికీ బాధితుల సమస్యలకు ఆశించిన ప్రాధాన్యత లభించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న గిరిజన రైతులకు న్యాయం జరగాలని, వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కావాలి

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజకీయంగా సముచిత అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని హన్మ నాయక్ పేర్కొన్నారు. ముఖ్యంగా మైదాన ప్రాంత బంజారా గిరిజనులకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని, మంత్రివర్గం, నామినేటెడ్ పదవులు, ప్రభుత్వ సంస్థలు, చట్టసభల్లో తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. అణగారిన వర్గాలకు చెందిన నాయకులు రాజకీయంగా ఎదిగేందుకు పార్టీలు ప్రోత్సాహం అందించాలని సూచించారు.

చల్లా వంశీచంద్ రెడ్డి వ్యవహారశైలి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నాయకులకు రాజకీయ అవకాశాలు కల్పించే విషయంలో కనిపిస్తున్న తీరుపై తమకు అసంతృప్తి ఉందని తెలిపారు. ఎదుగుతున్న బహుజన, గిరిజన నాయకత్వానికి తగిన గుర్తింపు ఇవ్వాలని, సామాజిక న్యాయం మాటల్లో కాకుండా రాజకీయ అవకాశాల కల్పనలోనూ కనిపించాలని పేర్కొన్నారు.

కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసం.. బీఆర్ఎస్ వైపు అడుగులు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్, రైతు సంక్షేమం, గిరిజన అభివృద్ధి వంటి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలు తమను ఆకర్షించాయని వీ. హన్మ నాయక్ తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంపై కూడా విశ్వాసం వ్యక్తం చేశారు. బంజారా గిరిజన సమాజానికి రాజకీయంగా మరింత బలమైన వేదికను కల్పించాలనే ఆలోచనతో బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. తమ రాజకీయ నిర్ణయం వెనుక వ్యక్తిగత పదవులు, స్వార్థ ప్రయోజనాలు లేవని, బంజారా సమాజ భవిష్యత్తు, గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ గుర్తింపు మాత్రమే ప్రధాన అంశాలని స్పష్టం చేశారు. మైదాన ప్రాంత బంజారాల సమస్యలను రాష్ట్రస్థాయిలో బలంగా వినిపిస్తూ, వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగనున్నట్లు తెలిపారు.

వ్యక్తిగత విభేదాలు లేవు.. రాజకీయ నిర్ణయం మాత్రమే

కాంగ్రెస్ పార్టీలో తనతో కలిసి పనిచేసిన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలపై ఎలాంటి వ్యక్తిగత వ్యతిరేకత లేదని హన్మ నాయక్ స్పష్టం చేశారు. ఇన్నాళ్లు తనతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరినీ గౌరవిస్తానని తెలిపారు. రాజకీయంగా మార్గం మార్చుకున్నంత మాత్రాన వ్యక్తిగత సంబంధాలు మారవని పేర్కొన్నారు. తమ పోరాటం ఎవరికీ వ్యతిరేకంగా కాదని, బంజారా గిరిజన సమాజానికి న్యాయం జరగాలనే లక్ష్యంతోనే రాజకీయ నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

బంజారా రాజకీయ భవిష్యత్తుపై చర్చ

వీ. హన్మ నాయక్ తీసుకున్న ఈ నిర్ణయం కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు కడ్తాల్ పరిసర ప్రాంతాల్లో రాజకీయ చర్చకు దారితీసింది. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన గిరిజన నాయకుడు ఇప్పుడు బీఆర్ఎస్ వైపు అడుగులు వేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా బంజారా గిరిజనుల రాజకీయ ప్రాతినిధ్యం, భూసమస్యలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ఆయన తన రాజకీయ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా ప్రస్తావించడం చర్చనీయాంశంగా మారింది. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీలో ఆయన చేరిక కార్యక్రమం ఎప్పుడు, ఎక్కడ నిర్వహించబడుతుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

ఈ విలేకరుల సమావేశంలో కడ్తాల్ మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, గిరిజన సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వీ. హన్మ నాయక్, కార్మల్పహాడ్ మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, సాలార్‌పూర్ సర్పంచ్ రమేష్, నార్లకుంట సర్పంచ్ రాంచందర్, గడ్డమీద తండా సర్పంచ్ చిట్టి రమేష్, బంజారా సేవాదళ్ సురేష్ నాయక్ ఇస్లావత్, సుమన్, సక్రు, సరియా, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

నాగులవంచ లో .ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు. ప్రక్రియ ప్రారంభం..

ప్రారంభించిన వారు :- శ్రీమతి నారగాని రాంబాయి (సర్పంచ్),



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఈ సందర్భంగా సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క కుటుంబ యజమాని తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని, తద్వారా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్,వార్డు సభ్యురాలు అనగాని జానకి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బుద్దె చిరంజీవి,దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు,చిన్నమండవ, సీతంపేట,తిమ్మినేనిపాలెం, నేరడ,కోమట్లగూడెం గ్రామ పంచాయతీల కార్యదర్శులు రామారావు,శ్రీనివాసరావు, శశికళ,రాధారాణి,అర్జున్, గ్రామ పెద్దలు వంకాయలపాటి వెంకట లచ్చయ్య,తోటకూరి వెంకట నరసయ్య,ఎల్లంపల్లి సతీష్,ఆలస్యం శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం మేట్ గార్లపాటి కాంతారావు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

కామ్రేడ్ రాచకొండ ఆదిలక్ష్మికి ఘననివాళ్లు : సిపిఐ నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం బస్వాపురం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ మహిళా నాయకురాలు రాచకొండ ఆదిలక్ష్మి (60) రాత్రి గుండెపోటుతో మృతి చెందినారు ఆమె పార్థివదేహానికి పార్టీ జెండా కప్పి పూలు వేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

పేద కుటుంబాలకు ఇందిరమ్మ బీమా కొండంత అండ

- మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దార్శనికతతోనే ఈ బృహత్తర పథకం
- పైసా ప్రీమియం లేకుండ నే రూ. 5 లక్షల జీవిత బీమా ధీమా
- ఇల్లెందులపాడులో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్ సుజాత





మధిరసవంబర్ 20(సికె న్యూస్)మధిరనిరుపేద,మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భద్రతకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని తీసుకొచ్చిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు.శుక్రవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు వార్డులో పథకం నమోదు ప్రక్రియను ఆమె లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పరితపించే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, దార్శనికతతోనే ఈ బృహత్తర పథకం కార్యరూపం దాల్చిందని కొనియాడారు. ఇంట్లో దీపం వెలుగుతున్నంత సేపే సందడి ఉంటుందని, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆ ఇంటికి కొండంత అండ అని తెలిపారు. ఆ పెద్దదిక్కుకు అనుకోని ఆపద వస్తే కుటుంబం రోడ్డున పడకూడదని, పిల్లల చదువులు ఆగకూడదన్న ఉన్నత ఆశయంతో భట్టి విక్రమార్క ఈ పథకానికి రూపకల్పన చేశారని ప్రశంసించారు.

ఒక్క పైసా భారం లేకుండానే జీవితకాల భద్రతలి

లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా, ఆ పూర్తి ఆర్థిక భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తోందని సుజాత స్పష్టం చేశారు. ప్రజలు కేవలం పది నిమిషాల సమయం కేటాయిస్తే కుటుంబానికి కొండంత భరోసా లభించే ఈ సువర్ణావకాశాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని కోరారు.డిప్యూటీ సీఎం ఆశయాలకు అనుగుణంగా మధిరలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని,ఏ ఒక్క కుటుంబం కూడా ఈ పథకానికి దూరం కాకూడదని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్,కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరావు, బానోతు రమణ నాయక్, శ్రీపాల శెట్టి వెంకటరావు, నగరికంటి రాజేశ్వరి, బోడపూడి రేవతి,బొల్లెద్దు విజయ్ కుమారి, షేక్ రసీదున్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,జిల్లా నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పొద్దుటూరు గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో

అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రొద్దుటూరు గ్రామంలోనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఇరుముడుల కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి నామస్మరణతో అశేష జన వాహిని మధ్య ఎంతో కన్నుల విందుగా ఎంతో ఘనంగా జరిగినది దీంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిన జనవాహినితో ఆహ్లాదకరంగా ఎంతో కన్నుల విందుగా కనిపించింది దీంతో ప్రొద్దుటూరు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు అయ్యప్ప స్వాములు గ్రామ



ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వాముల ఇరుముడుల కార్యక్రమాన్ని తిలకించారు

బాల్య వివాహాలతో బాలల భవిష్యత్తుకు ముప్పు



- బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత: సర్పంచ్ చాపలమడుగు వీరబాబు
- డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి,

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నవంబర్ 20:

బాలల హక్కులను కాపాడటంతో పాటు వారికి సురక్షితమైన భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు అన్నారు. చైల్డ్ రైట్స్ వీక్‌లో భాగంగా చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలోని స్థానిక అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల చిన్నారులు చదువుకు దూరమవడమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. చిన్న వయసులోనే పెళ్లి బాధ్యతలు మోయడం వల్ల వారి చదువు, ఎదుగుదల, భవిష్యత్తు అవకాశాలు దెబ్బతింటాయని వివరించారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిస్తే వెంటనే అప్రమత్తమై సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తానని తెలిపారు. బాల్య వివాహాల నివారణలో గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అలాగే నేటి బాలలు, విద్యార్థులు మాదకద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా ఉపయోగించాలని, గుర్తుతెలియని లింకులు తెరవడం, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, ఆన్‌లైన్ మోసాలకు గురికావడం వంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.బాలలపై వేధింపులు జరిగినా, ఎవరైనా ఆపదలో ఉన్నా తక్షణ సహాయం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేయవచ్చని, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కార్యక్రమంలో వివరించారు.

అనంతరం అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు నాగ సీతారత్నం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయులు పీతం వెంకటేష్, రామకృష్ణ, వెంకమ్మ, అంజమ్మ, మేరమ్మ, గంగోత్రి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు ప్రక్రియను శుక్రవారం చింతకాని గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ కిలారి మనోహర్ బాబు ఆధ్వర్యంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కిలారి మనోహర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబ యజమాని తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జీపీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాలతో విద్యార్థులకు ఉలాసం,ఎంఈఓ నీరజ,



సీ కే న్యూస్ చేగుంట / జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ఆదేశం మేరకు శుక్రవారం చేగుంట మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థులకు స్థానిక మోడల్ స్కూల్లో క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది . ఈ క్విజ్ పోటీల్లో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి కే ప్రణవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరీంనగర్, 9వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి మహాలక్ష్మి మోడల్ స్కూల్ చేగుంట, 8వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి కే శివాని జడ్.పి.హెచ్.ఎస్ కరీంనగర్ కి మండల విద్యాధికారి నీరజ మరియు క్విజ్ ఇంచార్జ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోనాల కృష్ణారావు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ క్విజ్ పోటీల నిర్వహించడం వల్ల విద్యార్థుల్లోని విజ్ఞానాన్ని వెలికి తీయవచ్చు అని, విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని, భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించడానికి చక్కటి అవకాశం గా ఉంటుందని అన్నారు.మండల స్థాయిలో విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు జిల్లా స్థాయిలో 26 తారీకు నాడు సెమీఫైనల్స్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ మరియు క్విజ్ మాస్టర్లుగా రావుల వెంకటేష్, శ్రీనివాస్, దేవరాజ్, మరియు టెక్నికల్ ఆఫీసర్స్ గా చరణ్ దాస్, పులి రమేష్, సంతోష్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్స్ చల్లా లక్ష్మణ్, గందే పాండు, ప్రభాకర్, మహేందర్ రెడ్డి, యాదగిరి, వీణ, సంధ్యారాణి, రాజశేఖర్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోమట్లగూడెంలో రూ. 5 లక్షల నాబార్డు నిధులతో సి.సి రోడ్డు పనులు ప్రారంభం



సిరె న్యూస్ నవంబర్ 20 మహబూబాబాద్ జిల్లా (పతినిధి: దుర్గం మురళి గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలో నాబార్డు గ్రాంట్ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టిన సి.సి రోడ్డు నిర్మాణ పనులను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు ప్రారంభించారు

నాబార్డు గ్రాంట్ అంటే ఏంటి?

నాబార్డు అంటే షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక ప్రణాళిక (నాఎష్టవనబశ్రీవన జుర్వం నాబఎ న్రాశ్రీఖఅ). షెడ్యూల్డ్ కులాల ప్రజలు నివసించే గ్రామాల్లో, కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, కమ్యూనిటీ హాల్ వంటి మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించే నిధులు ఇవి. ఈ నిధులు వేరే పనులకు వాడకూడదు, కేవలం ఎస్సీ ప్రజల అభివృద్ధి కోసమే వాడాలి.

మంత్రి సీతక్క గారి చొరవతో, జిల్లా మంత్రిగా మన మండల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడం జరిగింది. దానిలో భాగంగా కోమట్లగూడెం గ్రామానికి రూ. 5 లక్షలు మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జాడి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ... మంత్రి సీతక్క గారి ఆశీస్సులతో గంగారం మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, కోమట్లగూడెంలో చాలా కాలంగా ఉన్న రోడ్డు సమస్య ఈ సి.సి రోడ్డుతో తీరుతుందని అన్నారు. వర్షాకాలంలో బురదలో నడవాల్సిన బాధ ఇక ఉండదని చెప్పారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సర్పంచుల రాజీవ్ గాంధీ సంఘటన్ శిక్షణ కేంద్రం

- ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు.(జికళ్యాణ్)నవంబర్ 20.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ఇల్లందు లోని కాంగ్రెస్ పార్టీ సర్పంచుల రాజీవ్ గాంధీ సంఘటన్ శిక్షణ శిబిరం ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లందరికీ కాంగ్రెస్ పార్టీ యొక్క విశిష్టతను పరిపాలన నిర్ణయాలపై దిశా నిర్దేశం చేసిన శుభాష్ యాక్ర, మార్క్ రాజేంద్ర యాదవ్గాం,రాజీవ్ గాంధీ,ఇంధీరా గాంధీ చూపిన బాటలో నడుస్తూ పేదలకు అండగా నిలువాలి ఇల్లందు నియోజకవర్గం లోని ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామ పంచాయితి పరిధిలోని ఎస్ ఎస్ పంక్షన్ హాల్ నందు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లందరికి గౌరవ శాసన సభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సంఘటన్ సర్పంచ్ ల శిక్షణ శిబిరం లో ముఖ్య అతిథులుగా హజరై కాంగ్రెస్ పార్టీ యొక్క విశిష్టత, ప్రాముఖ్యత,పేదలకోసం చేసిన త్యాగాలు,పరిపాలన ధక్షత కు సంబంధీత అంశాల గురించి దిశానిర్దేశం చేసిన ఇల్లందు శాసన సభ్యులు రాజీవ్ గాంధీ సంఘటన్ జాతీయ సెక్రెటరి సుభాష్ యాక్ర,రాజేంద్ర యాదవ్ ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మహబుబాబాద్ జిల్లా కాంగ్రెస్ సెక్రెటరి మూల మధుకర్ రెడ్డి, ఇల్లందు మండలం, టౌన్ అధ్యక్షులు మండల రామహేష్,బోళ్ళ సూర్యం, స్థానిక సర్పంచ్ అరెం ప్రియాంక,టేకులపల్లి, గార్ల, బయ్యారం, కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యాంబాబు,తాళ్ళపల్లి క్రిష్ణ గౌడ్, జూలకంటి సితారాం రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యులు ఎట్టి హరిక్రిష్ణ, ఖాదర్ పాషా, వై శ్రీనివాస్ రెడ్డి, బత్తుల వీరయ్య, పెద్దబాబు,భుక్యా రాంబాబు కొత్తగూడెం మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్,భుక్యా గణేష్, దిశా కమిటి సభ్యురాలు బానోత్ శారద,5మండలాల సర్పంచులు,నాయకుల, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు

ఇన్ములనర్వలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎంపీడీఓ డాక్టర్ సీహెచ్ అరుంధతి



షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సిరె న్యూస్ ప్రతినిధి నవంబర్ 20: రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు మండలంపరిధిలోనిఇన్ములనర్వ గ్రామపంచాయతీ పరిధిలో

తెలంగాణరాష్ట్ర,ప్రభుత్వం,ప్రతిష్టాత్మకంగా,ప్రవేశపెడుతున్న,ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని,కొత్తూరు,మండలంలోని,ఇన్ములనర్వ,గ్రామపంచాయతీలో,ప్రారంభించారు.ఈకార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ సీహెచ్అరుంధతి అధ్యక్షత వహించారు.ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.ఆర్థికంగా,కుటుంబాలకు భరోసా కల్పించడం, ఆపద సమయంలోబాధిత,కుటుంబాలకు అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, ఉప సర్పంచ్ సయ్యద్ సిరాజ్, కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మేక గూడా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అంబాటి ప్రభాకర్ ఐసీడీఎస్ సూపర్వైజర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తదితరులు రేవతి, ఏపీఓ, ఏఈఓ, ఏఎస్ఓ, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

ఐటీసీ గ్లోబల్ క్రిప్టో కరెన్సీ మోసం కేసులో అదే నిందితులపై మరో కేసు నమోదు



- పెట్టుబడుల పేరుతో మరో ఇద్దరు బాధితుల నుంచి రూ.1,45,300 వసూలు
- డబ్బులు తిరిగి చెల్లించకుండా మోసానికి పాల్పడిన నిందితులు
- నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన ఆదిలాబాద్ టూ టౌన్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు

సిరె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్

ఐటీసీ గ్లోబల్ క్రిప్టో కరెన్సీ పేరుతో అధిక లాభాలు వస్తాయని నమ్మించి ప్రజల నుంచి పెట్టుబడుల రూపంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడిన నిందితులపై ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదైనట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు. ఈ కేసులో సంబంధం ఉన్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

కేసు వివరాలు:

2023 సంవత్సరంలో ఐటీసీ గ్లోబల్ సంస్థ ప్రతినిధులైన గాజుల ప్రమోద్ కుమార్, వేముల సుధీర్ తదితరులు ఫిర్యాదుదారులైన మేకల రాకేష్ను సంప్రదించి, క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించారు. వారి మాటలు నమ్మిన రాకేష్ రూ.95,300 పెట్టుబడిగా అందజేశారు. అదేవిధంగా రాకేష్ మిత్రుడైన దువ్వాక నరసింహులు కూడా రూ.50,000 వారికి చెల్లించారు.

అయితే, పెట్టుబడిగా ఇచ్చిన డబ్బులను తిరిగి చెల్లించాలని పలుమార్లు కోరినప్పటికీ నిందితులు స్పందించకుండా కాలయాపన చేయడంతో తాము మోసపోయినట్లు గుర్తించిన బాధితులు బుధవారం ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో సంబంధం ఉన్న నలుగురు నిందితులు ఇదివరకే జైలు లో ఉండగా వారిని పి టి వారెంట్ ద్వారా ఈరోజు అరెస్ట్ చేసినట్లు ఇన్స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు.

అరెస్టయిన నిందితుల వివరాలు:

1. పొలమారశెట్టి రత్నరాజు ఏ రత్నం రాజు (47), ం/శి ప్రకాష్ రావు.
2. దొండపాటి లక్ష్మణరావు ఏ లాల్రాజ్ (46), ం/శి సోమరాజు.
3. గాజుల ప్రమోద్ కుమార్ (37), ం/శి లింగమూర్తి.
4. వేముల సుధీర్.

ప్రజలకు సూచనలు:

క్రిప్టో కరెన్సీ పేరుతో తక్కువ సమయంలో పెట్టుబడులు రెట్టింపు చేస్తామని, అధిక లాభాలు ఇస్తామని చెప్పే వ్యక్తులు, సంస్థల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్స్పెక్టర్ కె. నాగరాజు సూచించారు. ఎలాంటి పెట్టుబడులు పెట్టే ముందైనా సంబంధిత సంస్థ విశ్వసనీయత, చట్టబద్ధతను పూర్తిగా పరిశీలించాలని కోరారు.

ఇలాంటి మోసాలకు గురైనవారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, సైబర్ ఆర్థిక మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్లైన్కు సమాచారం అందించాలని తెలిపారు.

నకిలీ షూరిటీ పత్రాలు సృష్టించి కోర్టులను మోసం చేస్తున్న నిందితుడు అరెస్ట్



- నకిలీ ఇంటి పన్ను రశీదులు, ధ్రువీకరణ పత్రాల తయారీ
- నకిలీ పత్రాలతో క్రిమినల్ కేసుల్లో నిందితులకు షూరిటీలు ఇచ్చి అక్రమ సంపాదన
- ఒకరి అరెస్ట్
- జైనథ్ సిఐ జి శ్రావణ్

సిరె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :జైలుకు వెళ్లిన నిందితులకు బెయిల్ కోసం షూరిటీలు ఇచ్చేందుకు నకిలీ ఇంటి పన్ను రశీదులు, ఇంటి ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్న వ్యక్తిని జైనథ్ పోలీసులు గుర్తించి అరెస్ట్ చేసినట్లు జైనథ్ సీఐ జి. శ్రవణ్ కుమార్ తెలిపారు.

కేసు వివరాలు:

బోరజ్ మండలం గిమ్మ గ్రామానికి చెందిన అమ్ముల రమేష్ గతంలో ఆర్మీలో పనిచేసి అనంతరం గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో క్రిమినల్ కేసుల్లో జైలుకు వెళ్లిన నిందితులకు షూరిటీలు ఇచ్చి డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు.

ఈ క్రమంలో గిమ్మ గ్రామ పంచాయతీ కార్యదర్శి కనపర్తి విజయ్ కుమార్తో కుమ్మక్కై తప్పుడు పేర్లతో ఇంటి పన్ను రశీదులు, ఇంటి ధ్రువీకరణ పత్రాలు తయారు చేయించేవాడు. వాటిపై గ్రామపంచాయతీ అధికారిక ముద్రలు, కార్యదర్శి సంతకాలు తీసుకొని అవసరమైన నిందితులకు షూరిటీ పత్రాలుగా అందజేసి వారి నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసేవాడు.

ఈ విషయంపై విశ్వసనీయ సమాచారం అందడంతో జైనథ్ పోలీసులు గిమ్మ గ్రామంలోని రమేష్ కిరాణా దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అతని వద్ద ఐదు ఇంటి పన్ను రశీదులు, ధ్రువీకరణ పత్రాలు లభించాయి. వీటిలో మూడు అసలైనవి కాగా, రెండు నకిలీ పత్రాలుగా గుర్తించారు.

పోలీసులు ఐదు ఇంటి పన్ను రశీదులు, ధ్రువీకరణ పత్రాలు, ఒక మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో అమ్ముల రమేష్ను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో జతీ.చీశీ.273/2026 ఖ/ూవష. 318(4), 336(3) తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

నిందితుల వివరాలు:

-1: అమ్ముల రమేష్ (43), ం/శీ భూమన్న, వృత్తి కిరాణా దుకాణం, గిమ్మ గ్రామం, బోరజ్ మండలం. (అరెస్ట్)

-2: కనపర్తి విజయ్ కుమార్, గిమ్మ గ్రామ పంచాయతీ కార్యదర్శి.

జైనథ్ సీఐ జి. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ:

క్రిమినల్ కేసుల్లో బెయిల్ కోసం షూరిటీలు ఇచ్చే విషయంలో నకిలీ పత్రాలను ఉపయోగించడం, ప్రభుత్వ అధికారిక ముద్రలు, సంతకాలను దుర్వినియోగం చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శ్రీ తిమ్మప్ప స్వామి హుండీకి భక్తుల కానుకల వెల్లువ!

- ఆదిశిలాక్షేత్రంలో రూ.24,66,640 ఆదాయం.గతేడాదితో పోలిస్తే రూ.2,83,704 అదనం..



మల్దకల్ నవంబర్20: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ప్రసిద్ధ ఆదిశిలాక్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (శ్రీ తిమ్మప్ప స్వామి) దేవస్థానానికి భక్తులు సమర్పించిన కానుకలతో హుండీ ఆదాయం గణనీయంగా పెరిగింది. హుండీ లెక్కింపులో మొత్తం రూ.24,66,640 ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి వెల్లడించారు.శుక్రవారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గత ఏడాది హుండీ ద్వారా రూ.21,82,936 ఆదాయం రాగా, ఈసారి రూ.24,66,640 ఆదాయం సమకూరింది. గతేడాదితో పోలిస్తే ఈసారి రూ.2,83,704 అదనపు ఆదాయం లభించడం విశేషం. అదేవిధంగా చింతలముని దేవాలయ హుండీ ద్వారా రూ.26,141 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో అభిలాష్ ఆధ్వర్యంలో ఎస్వీఎస్ సేవాసమితికి చెందిన సుమారు 125 మంది సభ్యులు పాల్గొని స్వచ్ఛందంగా సేవలందించారు. కార్యక్రమం అనంతరం సేవాసమితి సభ్యులను ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్, ఎస్వీ ఫంక్షన్ హాల్ పట్వారి అరవిందరావు, చంద్రశేఖరరావు, బాబురావు, దేవాదాయ శాఖ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగలవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బాల్య వివాహాలు సెమినార్ కార్యక్రమం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రభుత్వం జూనిపర్ కాలేజీ నాగులవంచ లో బాల్య వివాహాలు పై గౌరవ ప్రిన్సిపాల్ జూ నవీన్ బాబు ఆధ్వర్యంలో సెమినార్ యిజరిగింది ఈ సందర్భంగా బాల్యవివాహాలు కారణలు. నష్టాలు నివారణ మార్గాలు చట్టాలు గూర్చి సుదీర్గం గా వివరించారు ఈ. కార్యక్రమ ఇంచార్జి కృష్ణర్జున్ రావు యింజం మాట్లాడుతూ ఆడపిల్లలు ఈ వయసు లో తల్లి దండ్రులుకు నమ్మకం భరోసా కలిగించి చదువు పై దృష్టి పెట్టాలని వివరించారు ఈ కార్యక్రమం లో కళాశాల అంం ూూ మల్లయ్య అధ్యాపకులు అయూబ్ విజయ్ రాంబాబు నాగేశ్వరావు వెంకటరెడ్డి ఐశ్వర్ . పరీనా ఖాన్ ఉష కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థుల పాల్గున్నారు

ఎల్ నినో ప్రభావం -- వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో,

- ఆరుతడి పంటలు, నూనెగింజల సాగుకు రైతులు మొగ్గు చూపాలి.
- జిల్లా వ్యవసాయ అధికారి,దేవ్ కుమార్,

సీ కే న్యూస్ చేగుంట / చేగుంట మండల పెద్ద శివనూర్ గ్రామంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ,ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉండటం, భూగర్భ జలమట్టాలు పడిపోవడం, సాగునీటి వనరుల్లో నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని చేగుంట మండలం లోని పెద్దశివనూర్ గ్రామసభ లో జిల్లా వ్యవసాయధికారి దేవుకుమార్ సూచించారు.

నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలైన జొన్న, మొక్కజొన్న, సజ్జ, కంది, పెసర, మినుము, శనగ వంటి పంటలను సాగు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

అదేవిధంగా వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి నూనెగింజల పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలుపటం జరిగింది.అంతేకాకుండా, దీర్ఘకాలిక ఆదాయాన్ని పొందే అవకాశం ఉన్న ఆయిల్ పామ్ సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలి. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు, తగినంత నీటి వసతి ఉన్న రైతులు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సలహాలు తీసుకొని సాగు చేపట్టాలని తెలుపటమైనది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ అన్నం మల్లేష్ , వార్డు మెంబెర్స్, ఎమ్మార్వో బాలలక్ష్మి, ఎంపీడీవో చెన్నారెడ్డి, ఎమ్ఏఓ, వ్యవసాయ అధికారి హరిప్రసాద్,పశువైద్యాధికారి,ఇరిగేషన్ ఏఈ, ఎలక్ట్రిసిటీ ఏఈ, హౌసింగ్ ఏఈ, ఏపీవో, ఏఈఓ, రైతులు ప్రజలు పాల్గొన్నారు,



అర్హులైన పేదల జీవితాల్లో కొత్త వెలుగులు!

- ఆరగిద్దలో నూతన చేయూత పింఛన్ ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ
- లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన సర్పంచ్ ఏ. బాలకృష్ణ.

గట్టు నవంబర్20: జోగులంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఆరగిద్ద గ్రామంలో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆరగిద్ద గ్రామ సర్పంచ్ ఏ. బాలకృష్ణ అన్నారు. గ్రామంలో నూతనంగా చేయూత పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఏ. బాలకృష్ణ స్వయంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా చేనేత కార్మికులు, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నూతనంగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం సర్పంచ్ ఏ. బాలకృష్ణ మాట్లాడుతూ.. పింఛన్లు పేదలకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వారి జీవితాలకు కొండంత భరోసా అని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, నిరుపేద కుటుంబాలకు ప్రతినెలా అందే పింఛన్ వారి రోజువారీ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. నూతనంగా పింఛన్లు మంజూరైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ సంక్షేమానికి గ్రామస్థాయిలో చేయూత.. అర్హులైన పేదల ముఖాల్లో చిరునవ్వులే లక్ష్యం!

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు 'దీవశ్రీశీఅస్త్రఅఅస్త్ర --ూూ జీశీబతీఅవఎ శీట ూశీజవ' పుస్తకం బహూకరణ

కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ రచించిన పుస్తకాన్ని అందజేసిన మైలారం విశాల్

షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 20: రంగారెడ్డి జిల్లాషాద్‌నగర్ నియోజకవర్గ కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మైలారం విశాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యేను కలిసి ప్రముఖ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ రచించిన 'దీవశ్రీశీఅస్త్రఅఅస్త్ర --ూూ జీశీబతీఅవఎ శీట ూశీజవ' పుస్తకాన్ని బహూకరించారు.



ఈ సందర్భంగా మైలారం విశాల్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పుస్తకాన్ని అందజేసి తన అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు. సోనియా గాంధీ రచించిన ఈ పుస్తకాన్ని ఎమ్మెల్యేకు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మైలారం విశాల్‌తో ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంలి
- మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం మున్సిపాలిటీ పరిధిలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోకుండా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.5 లక్షల జీవిత బీమా పరిహారం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ బీమాకు సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. బీమా పొందే వ్యక్తి తప్పనిసరిగా తన నామినీ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని,సద్వినియోగం,చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిల్కమర్రి నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింత సాయి తేజశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దాపూర్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన



డయల్ 112, మహిళల భద్రత, బాలల హక్కులపై అవగాహన కల్పించిన కొత్తూరు పోలీసులు

కొత్తూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో

షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 20:కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల్లో భాగంగా కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో సిద్దాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, డయల్ 112 సేవలు, విద్యార్థుల వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ సి. సత్యశీల రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం వెల్లడించకూడదని వివరించారు.అలాగే గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందేందుకు డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

మహిళలు, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ఈవ్‌టీజింగ్, వేధింపులకు పాల్పడటం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.విద్యార్థులకు బాలల హక్కులు, పోక్సో చట్టం, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, వ్యక్తిగత భద్రత, ఆన్‌లైన్ సురక్షిత వినియోగంపై కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి, మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సామాజిక సమస్యలు, చట్టాలపై అవగాహన కల్పిస్తూ, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాల్సిన అవసరాన్ని పోలీసులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో వివాహాలు, గృహప్రవేశాలు, ధోతీ వేడుకలు, జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 20 షాద్‌నగర్: నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు వివాహ, గృహప్రవేశ, ధోతీ వేడుకలు, జన్మదిన వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు, చిన్నారులు, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. అలాగే వేడుకలు నిర్వహించుకున్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సర్పంచులు శ్వేతా శివకుమార్ రెడ్డి, అనుష రవీందర్ రెడ్డి, సులోచన గణేష్ గౌడ్, మీనాక్షి దశరథ్, మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, యారం శేఖర్ రెడ్డి, ముట్‌పూర్ నర్సింహారెడ్డి, మక్తగూడ రాజు, మాజీ ఎంపీటీసీ కట్న రవీందర్, గూడూరు మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, ఉపసర్పంచ్ శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తిమ్మాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ద్విచక్ర వాహనదారుడు మృతి

- వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టిన కారు.. తీవ్ర గాయాలతో వ్యక్తి మృతి
- కోతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

షాద్ నగర్ నియోజకవర్గ కోతూరు సి.కె న్యూస్ ప్రతినిధి , నవంబర్ 20:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని తిమ్మాపూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన గురువారం రాత్రి సుమారు 10:40 గంటల సమయంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లా దేవపాడ గ్రామానికి చెందిన రాజేష్ కుమార్ రౌత్ (31) కొత్తూరు ప్రాంతంలోని రవి ఫుడ్స్ కంపెనీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. తన తమ్ముడితో కలిసి చేగూరు ఎక్స్ రోడ్డు సమీపంలో అద్దె గదిలో నివసిస్తున్నాడు.



ఈ క్రమంలో తన తమ్ముడిని తీసుకెళ్లేందుకు తిమ్మాపూర్‌లోని సుప్రీం కంపెనీ వద్దకు గ్లామర్ ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. అయితే తమ్ముడు ఆలస్యమవుతుందని చెప్పడంతో,తిరిగి,తనగదికి,బయలుదేరాడు.ఈ క్రమంలో తిమ్మాపూర్ ఎక్స్ రోడ్డు దాటిన సుమారు 50 మీటర్ల దూరంలో కోతూరు వైపు నుంచి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన మారుతి సుజుకి ఎస్-క్రాస్ కారు (ూ-07-ఫూ-9149) వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో రాజేష్ రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అతని తమ్ముడు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని ప్రైవేట్ అంబులెన్స్‌లో షాద్‌నగర్‌లోని ట్రైడెంట్ ఆసుపత్రికి తరలించాడు. అయితే అప్పటికే రాజేష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఈ ఘటనపై కోతూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

టవర్ కాపర్ వైర్లు, మోటార్ కేబుళ్ల చోరీ కేసులను ఛేదించిన షాద్‌నగర్ పోలీసులు




19 దొంగతనాల కేసుల్లో నిందితుడి ప్రమేయం.. రూ.2 లక్షల నగదు, చోరీకి ఉపయోగించిన పరికరాలు స్వాధీనం

ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడించిన డీసీపీ శిరీష రాఘవేందర్, ఏసీపీ లక్ష్మీనారాయణ

షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో టవర్ కాపర్ వైర్లు, మోటార్ కేబుళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. సాంకేతిక ఆధారాలు, పక్కా నిఘాతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను షాద్‌నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీపీ సి.హెచ్. శిరీష రాఘవేందర్, ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ వెల్లడించారు. షాద్‌నగర్‌తో పాటు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 19 దొంగతనాల కేసుల్లో నిందితుడి ప్రమేయం ఉన్నట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు.నిందితుడి వద్ద నుంచి రూ.2 లక్షల నగదుతో పాటు దొంగతనాలకు ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. నిందితుడి అరెస్టుతో పలు దొంగతనాల కేసులకు పరిష్కారం లభించిందని వివరించారు.ఈ కేసుల ఛేదనలో కీలకంగా పనిచేసిన పోలీసు అధికారులు, క్రైమ్ టీమ్ సిబ్బందిని డీసీపీ, ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి తగిన రివార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు.ప్రజల ఆస్తుల పరిరక్షణ, దొంగతనాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని, నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

స్వీట్ న్యూస్‌తో సమంత సర్‌ప్రైజ్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పింది. తన జీవితంలోకి కొత్త అతిథి అడుగు పెట్టిన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. పండంటి మగబిడ్డకు జన్మనిచ్చినట్లు అందమైన ఫొటోను షేర్ చేసుకుని తన సంతోషాన్ని అభిమానులతో పంచుకుంది. దీంతో సమంతకు సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఏడాది 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సమంత.. తర్వాత ప్రెగ్నెన్సీకి సంబంధించిన గుడ్ న్యూస్‌ను అభిమానులతో పంచుకున్నట్లు పోస్ట్‌లో పేర్కొంది. అప్పటి నుంచి అప్పుడప్పుడు బేబీ బంప్‌తో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటోంది. అయితే తాజాగా ఆమె చేసిన ప్రకటన మాత్రం అందరినీ ఆనందంలో ముంచెత్తింది. మరో విశేషం ఏమిటంటే.. తమ బుల్లి వారసుడికి సమంత, ఆమె భర్త ముందుగానే పేరు కూడా ఖరారు చేశారు. 'దేవ్ నిడిమోరు' అంటూ బిడ్డ పేరును వెల్లడించింది. నవంబర్ 19న తమ బిడ్డ జన్మించినట్లు తేదీని కూడా పోస్ట్‌లో పేర్కొంది. దీంతో ఈ వార్త క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సమంత గుడ్ న్యూస్ తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నారు. మరోవైపు అభిమానులు కూడా తమ అభిమాన హీరోయిన్ జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభం కావడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తల్లిగా సమంతకు కొత్త ప్రయాణం మొదలైందంటూ శుభాకాంక్షలు చెబుతున్నారు. మొత్తానికి సమంత షేర్ చేసిన ఈ స్వీట్ సర్‌ప్రైజ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

హాట్ స్టార్!



విశ్వంభర

అదొక్కటే బ్యాలెన్స్

మెగాస్టార్ చిరంజీవితో దర్శకుడు వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఫాంటసీ అడ్వెంచర్ 'విశ్వంభర'పై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. విడుదల వాయిదాలతో విసుగెత్తిన ఫ్యాన్స్‌కు ఉత్సాహాన్నిస్తూ.. తాజాగా ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిల్మ్‌నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. అది.. 'విశ్వంభర' పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయని. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులను మేకర్స్ శరవేగంగా పూర్తి చేస్తున్నారట. ట్రైలర్ కట్ ఇప్పటికే సిద్ధమైనట్లు సమాచారం. మరోవైపు డబ్బింగ్ పనులను కూడా యుద్ధప్రాతిపదికన ముగించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో సినిమా విడుదలకు సంబంధించిన కీలక పనులన్నీ ఒక్కొక్కటిగా పూర్తవుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక ఇప్పుడు అందరి దృష్టి సినిమా విడుదల తేదీపైనే ఉంది. ట్రైలర్, డబ్బింగ్ పనులు కొలిక్కి వస్తున్న నేపథ్యంలో మేకర్స్ రిలీజ్ డేట్‌పై ఎప్పుడు ప్రకటన చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఆ ఒక్క అప్‌డేట్ వస్తే చిరంజీవి అభిమానులకు కూడా కొంత ఊరట లభించే అవకాశం ఉంది. ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషిక రంగనాథ్ తదితరులు నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణితో పాటు గౌర హరి సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. మరి ఇన్నాళ్ల ఎదురుచూపులకు తెరదించుతూ 'విశ్వంభర' ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందో చూడాలి.



ఓటీటీకి సైకలాజికల్ థ్రిల్లర్



తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలు కూడా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగలవని నిరూపించిన చిత్రాల్లో 'మయూఖ' ఒకటి. పాయల్ చెంగప్ప ప్రధాన పాత్రలో నటించిన ఈ సైకలాజికల్ థ్రిల్లర్ ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో మంచి ఆదరణ పొందడంతో పాటు అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రశంసలు అందుకున్న ఈ సినిమా డిజిటల్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ తేజ్ లాఖా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శశిధర్ నల్ల, ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మించారు. పరిమిత బడ్జెట్‌లోనే ఉత్కంఠభరితమైన కథనంతో తెరకెక్కిన ఈ సినిమా న్యూయార్క్, కేన్స్ వేదికలపై అంతర్జాతీయ అవార్డులను సైతం అందుకుంది. దీంతో విడుదలకు ముందే ఈ చిత్రానికి మంచి గుర్తింపు లభించింది. ప్రస్తుతం 'మయూఖ' అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. అంతేకాకుండా నవంబర్ 23 నుంచి తెలుగు, కన్నడ, తమిళం, హిందీ భాషల్లో అమెజాన్ ప్రైమ్ వీడియోతో పాటు జియో హాట్‌స్టార్‌లోనూ అందుబాటులోకి రానుంది. దీంతో మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు ఈ సినిమా చేరువ కానుంది. ఇక సినిమా కథ విషయానికి వస్తే.. మయూఖ ఓ బ్యాంకులో పనిచేసే పెళ్లికాని యువతి. ఇన్సూరెన్స్ పాలసీలు చేస్తూ నగరంలో ఒంటరిగా జీవిస్తుంటుంది. ఇదే సమయంలో నగరంలో ఒంటరిగా ఉండే మహిళలను లక్ష్యంగా చేసుకుని వరుస హత్యలు జరుగుతుంటాయి. చిన్నతనంలో ఎదురైన భయంకరమైన సంఘటనల కారణంగా ఇప్పటికే భయంతో జీవిస్తున్న మయూఖకు తన గదిలోనూ కొన్ని వింత అనుభవాలు ఎదురవుతాయి. ఈ పరిణామాల వెనుక ఉన్నది ఎవరు? హత్యలు చేస్తున్న అదృశ్య శత్రువు తదుపరి లక్ష్యం మయూఖేనా? అతడి నుంచి ఆమె ఎలా బయటపడింది? అన్న ఆసక్తికరమైన ప్రశ్నల చుట్టూ సినిమా సాగుతుంది. సైకలాజికల్ థ్రిల్లర్లు, మిస్టరీ కథలను ఇష్టపడే ఓటీటీ ప్రేక్షకులకు 'మయూఖ' మంచి ఎంపికగా నిలిచే అవకాశం ఉంది.

ఈఎన్‌'ఈ.. ముగ్గురే హైలెట్ అట!



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా, దర్శకుడు తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ 'ఈఎన్‌ఈ రిపీట్' ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి స్పందనను సొంతం చేసుకుంటోంది. యూత్‌తో కల్ట్ స్టేటస్ సంపాదించుకున్న మొదటి భాగానికి కొనసాగింపుగా వచ్చిన సినిమాపై మొదటి నుంచే ఆసక్తి నెలకొంది. అయితే సినిమా చూసిన ప్రేక్షకులు ఇప్పుడు ముఖ్యంగా ముగ్గురి పనితీరు గురించి సోషల్ మీడియాలో ప్రత్యేకంగా చర్చించుకుంటున్నారు. ఆ ముగ్గురే దర్శకుడు తరుణ్ భాస్కర్, హీరో విశ్వక్ సేన్, నటుడు అభినవ్ గోమటం. ఈ ముగ్గురి ప్రతిభ సినిమాకు ప్రధాన బలంగా నిలిచిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అభినవ్ గోమటం తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను నవ్వించడమే కాకుండా, సినిమాలోని ఓ కీలకమైన ఎమోషనల్ సీన్‌లోనూ అద్భుతమైన నటనను కనబరిచినట్లు ప్రశంసలు అందుకుంటున్నారు. ఇక విశ్వక్ సేన్‌లోని అసలైన నటుడిని ఈ సినిమా మరోసారి బయటకు తీసుకొచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి వైవిధ్యమైన కథలు, పాత్రలు విశ్వక్ మరిన్ని చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.

మరోవైపు కెప్టెన్ ఆఫ్ ది షిప్ తరుణ్ భాస్కర్ దర్శకత్వంపైనా ప్రశంసలు కురుస్తున్నాయి. మొదటి భాగానికి ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని సీక్వెల్‌ను ఎలా తెరకెక్కిస్తాడోనని ఎదురుచూసిన ప్రేక్షకులకు మరోసారి మంచి ఫ్రెండ్షిప్ ఎంటర్‌టైనర్ అందించాడనే టాక్ వినిపిస్తోంది. మొత్తానికి ఈ సినిమాలో విశ్వక్ సేన్ నటన, అభినవ్ గోమటం కామెడీతో పాటు ఎమోషన్స్, తరుణ్ భాస్కర్ దర్శకత్వం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. విశ్వక్ దర్శకత్వం కంటే ఇలాంటి పాత్రల్లో నటిస్తే బాగుంటుందని, తరుణ్ మాత్రం నటుడిగా కాకుండా దర్శకుడిగానే మరిన్ని సినిమాలు చేయాలని కొందరు ప్రేక్షకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

అయితే చిరు.. లేదంటే సూర్య!



దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తదుపరి ప్రాజెక్టుల విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాడట. ముఖ్యంగా జూనియర్ ఎన్టీఆర్‌తో చేయబోయే భారీ చిత్రంకంటే ముందే మరో సినిమాను పూర్తి చేయాలని త్రివిక్రమ్ భావిస్తున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ. ఎన్టీఆర్‌తో చేయాల్సిన 'గాడ్ ఆఫ్ వార్' భారీ బడ్జెట్ చిత్రం సెట్స్‌పైకి వెళ్లడానికి కనీసం ఏడాది సమయం పట్టొచ్చట. ఈలోగా ఖాళీగా ఉండకుండా మరో సినిమాను పూర్తి చేయాలని భావిస్తున్న త్రివిక్రమ్.. మెగాస్టార్‌తో ఇప్పటికే చర్చించినట్లు తెలుస్తోంది. డీవీవీ దానయ్య నిర్మాణంలో ఈ క్రేజీ కాంబినేషన్ పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం 'కాకా'తో బిజీగా ఉన్న చిరు, ఆ ప్రాజెక్టు పూర్తయ్యాకే ఫ్రీ కావొచ్చు. అలా.. చిరు సినిమా ఆలస్యమైతే మరో ఆప్షన్‌ను కూడా త్రివిక్రమ్ సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రత్యామ్నాయమే కోలీవుడ్ స్టార్ హీరో సూర్య. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు సూర్య ఇప్పటికే ఓ సినిమా చేయడానికి కమిట్ అవ్వడంతో పాటు, త్రివిక్రమ్ దర్శకత్వంలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ కాంబినేషన్ కూడా కార్యరూపం దాల్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మొత్తానికి చిరంజీవి గ్రీన్ సిగ్నల్ ఇస్తే మెగాస్టార్‌తో సినిమా చేయాలని, లేదంటే సూర్యతో ముందుకు వెళ్లాలని త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఈ రెండు క్రేజీ కాంబినేషన్లలో ముందుగా ఏది సెట్ అవుతుందో చూడాలి.

వృషకర్మ.. చైతూ పిచ్చ కాన్ఫిడెన్స్

అక్కినేని హీరో నాగచైతన్య తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 'వృషకర్మ' సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నాడు. ఇప్పటివరకు చేయని సరికొత్త జానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాతో ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందించబోతున్నట్లు చెబుతున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి రెండో పాటను విడుదల చేసిన చిత్రబృందం ప్రమోషన్లను మరింత వేగవంతం చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నాగచైతన్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. ఈ సినిమాను చూసేందుకు ప్రేక్షకులు, అభిమానులు భారీ అంచనాలతో థియేటర్లకు రావాలని నాగచైతన్య కోరాడు. తాము తెరకెక్కించిన 'వృషకర్మ' కచ్చితంగా ఆ అంచనాలను అందుకుంటుందని, ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. ముఖ్యంగా సినిమా కథాంశం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను కూడా వెల్లడించాడు. 'వృషకర్మ' కథ ఓ గుహలో ప్రారంభమవుతుందని, అక్కడి నుంచి జోస్యాల చుట్టూ తిరుగుతూ అనూహ్యమైన మలుపులతో ముందుకు సాగుతుందని చైతన్య తెలిపాడు. కథలోని మిస్టరీ, ఆసక్తికరమైన మలుపులు ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయని చెప్పుకొచ్చాడు. తెలుగు ప్రేక్షకులకు ఈ సినిమా ఓ సరికొత్త విజువల్ వండర్‌లా ఉంటుందని పేర్కొన్నాడు. ఇక కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మిస్టిక్ థ్రిల్లర్‌లో మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది. భారీ బడ్జెట్‌తో బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. మరి నాగచైతన్య ఎంతో నమ్మకంగా చెబుతున్న ఈ మిస్టిక్ థ్రిల్లర్ ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుంది? ఆయన చెబుతున్న విజువల్ వండర్ థియేటర్లలో ఎలాంటి అనుభూతిని అందిస్తుందో తెలియాలంటే డిసెంబర్ 4 వరకు వేచి చూడాల్సిందే.

